News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :166 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 3, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# టీచర్లే మా అంబాసిడర్లు



- మీ చేతుల్లో 26 లక్షల మంది పేద పిల్లల భవిష్యత్తు
- ప్రభుత్వ బడుల్లో 2 లక్షల మంది తగ్గుదలపై సమీక్షించుకుందాం
- పారిశుద్ధ్య కార్మికులను నియమిస్తాం.. బడులకు ఉచిత విద్యుత్తు ఇస్తాం
- గత ప్రభుత్వం ఉపాధ్యాయులను అవమానించేలా...అనుమానించేలా చూసింది
- మరోసారి ప్రజా ప్రభుత్వం ఉండాలంటే మీరు సహకరించాలి
- పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల సభలో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

ఉపాధ్యాయులు తేనెటీగల్లాంటి వారు. వాటి పని అవి చూసుకుంటూ ఉంటాయి. ఎవరైనా గులకరాయితో తేనెతుట్టెను కదిలిస్తే మాత్రం మూకుమ్మడిగా దాడిచేస్తాయి. టీచర్లు కూడా అంతే. వారికి పదోన్నతులు ఇద్దామని నిర్ణయించినప్పుడు ఎంతో మంది ఇలా నన్ను భయపెట్టారు. ఏదైనా తేడా అయితే ఇబ్బంది అవుతుందని చెప్పారు. నాకు వేరే స్వార్థం లేదు. నమ్మించి మోసం చేయాలనీ లేదు. వారికి పదోన్నతులు ఇవ్వడం సమంజసం.. పరిష్కరించాలని అధికారులకు చెప్పా. మా ప్రయత్నం విజయవంతమైంది.
- సీఎం రేవంత్‌రెడ్డి



# కొలువుల జాతర

అక్టోబరులో మరో గ్రూప్-1 నోటిఫికేషన్
2025లో కొత్త గ్రూప్-2, 3 ప్రకటనలు
ఫిబ్రవరిలో డీఎస్సీ
ఉద్యోగ క్యాలెండర్‌ప్రకటించిన ప్రభుత్వం
యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ తరహాలో ముందస్తు ప్రణాళిక



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తెలంగాణ సర్కారు ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించింది. ఉద్యోగ ప్రకటనలు ఎప్పుడు వెలువడేదీ, పరీక్షలు ఎప్పుడు నిర్వహించేదీ స్పష్టమైన కాలపరిమితితో కూడిన షెడ్యూలును అసెంబ్లీలో శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడించారు. గ్రూప్-1, 2, 3 సర్వీసులతో పాటు పోలీసు, సింగరేణి, గురుకుల, వైద్య విభాగాల ఉద్యోగాలతో పాటు ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు ఇందులో ఉన్నాయి. యూపీఎస్సీ, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) తరహాలో ఈ క్యాలెండర్‌ను

వివరాలు 2లో..

## తెదేపా కార్యాలయంపై దాడి కేసు.. మాజీ ఎమ్మెల్యే వంశీ కోసం గాలింపు

మరో ఇద్దరి అరెస్టు
హైదరాబాద్‌లో ప్రత్యేక బృందాల తనిఖీలు



సీకే న్యూస్ హైదరాబాద్ : కృష్ణా జిల్లా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టుకు వీలుగా పోలీసుల ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. తెదేపా కార్యాలయంపై దాడి కేసులో వంశీని ముద్దాయిగా చేర్చిన గన్నవరం పోలీసులు, ఆయన ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో 19 మందిని

వివరాలు 2లో..



## అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానం

- ఆరు రాష్ట్రాల్లో అధ్యయనానికి 4 బృందాలు
- ఆ నివేదికపై కేబినెట్‌లో చర్చించి, నెలాఖరులోగా పాలసీ
- జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లన్నీ అందుబాటులో ఉంచాలి
- గత ప్రభుత్వం తెచ్చిన నాణ్యత లేని మద్యానికి చెల్లుచీటీ
- నాటి కుంభకోణం దస్త్రాలన్నీ సీఐడీకి అప్పగించండి
- ఎక్సైజ్‌పై సమీక్షలో సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : అక్టోబరు ఒకటో తేదీ నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని మద్యం విధానాలను అధ్యయనం చేసేందుకు ఎక్సైజ్ అధికారులతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. ఆయా రాష్ట్రాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను కూడా పరిశీలించి ఈ నెల 12లోగా ఈ బృందాలు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనున్నాయి. మరోవైపు కొత్త మద్యం విధానం ఎలా ఉండాలనేదానిపై

## ఒక్కొక్కరి తోలు తీస్తా..

అసెంబ్లీలో దానం మాస్ వార్నింగ్



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యాఖ్యలు తెలంగాణ అసెంబ్లీలో కాక రేపాయి. హైదరాబాద్ అభివృద్ధికి సంబంధించిన చర్చలో భాగంగా మాట్లాడిన ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విరుచుకు పడ్డారు. దానం మాట్లాడుతుండగా

వివరాలు 2లో..

## ఏం చేయాలో ఇప్పుడే చెప్పలేం



- చువ్వలు తొలగించాలి.. లేదా తుప్పు శుభ్రం చేయాలి
- పూర్తిగా పరీక్షించాకే తేలనున్న కట్టడాల సామర్థ్యం
- ఆ తర్వాతే పనులు ప్రారంభించాలి
- అమరావతిలో నిర్మాణాల పటిష్ఠతను పరిశీలించిన హైదరాబాద్ ఐఐటీ బృందం

వివరాలు 2లో..

## పెట్టుబడులే లక్ష్యంగా విదేశాలకు సీఎం

- నేటి నుంచి అమెరికా, దక్షిణ కొరియా పర్యటన
- అమెరికాలో సీఎం బృందంతో కలవనున్న శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి



రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనకు బయలుదేరనున్నారు.

వివరాలు 2లో..

# అది దుశ్శాసన సభ

- కాంగ్రెస్ సభ్యులు దుర్భాషలాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు
- ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు
- జాబ్ క్యాలెండర్ కాదు.. ఫేక్ క్యాలెండర్
- భారాస నేతల మండిపాటు
- గన్‌పార్కు వద్ద నిరసన
- అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై దానం క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..



## విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

భూదందాలు.. ఆర్థిక నేరాలతో సంబంధంపై ఆరా
కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసు పునర్విచారణ?



వైకాపా నేత, విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు అనేక భూదందాలు, ఆర్థిక నేరాలతో సంబంధాలు ఉన్నాయనే

వివరాలు 2లో..

# టీచర్లే మా అంబాసిడర్లు

'తెలంగాణ ప్రజలు దొరల గడీల్లో బందీ కాకూడదు.. పేదరికం నుంచి విముక్తి కలగాలంటే చదువే మార్గం. పేద పిల్లలకు అంకితభావంతో చదువు చెప్పే బాధ్యత మీదే. మా ప్రభుత్వానికి మీరే బ్రాండ్ అంబాసిడర్లు. మిమ్మల్ని సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం. ఈ ప్రభుత్వం మొన్న నిలబడిందన్నా, రేపు మళ్లీ గెలవాలన్నా మీ సహకారం ఉండాలి. మీరు పేద పిల్లలకు విద్య నేర్పించండి. మీకు ఏం కావాలన్నా చేసే బాధ్యత మాది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. తెలంగాణ నిర్బంధ సంకెళ్లు తెగాలంటే పేదలకు నాణ్యమైన చదువు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరారు. రాష్ట్రంలో ఇటీవల పదోన్నతులు పొందిన దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ముఖాముఖి సభలో ఆయన ప్రసంగించారు. దిల్లీలో కేజ్రీవాల్ మూడు సార్లు గెలిచారంటే కారణం బస్తీల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను చేరువ చేయడమేనన్నారు. మరోసారి రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉండాలంటే ఇక్కడా చదువులు బాగుండాలన్నారు. బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆచార్య కోదండరాం, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.

**వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన ఉపాధ్యాయ సిబ్బంది**

**తెలంగాణ భవిష్యత్తు మీ రూపంలోనే ఉంది**

"గత డిసెంబరులో మా ప్రభుత్వం ఏర్పాటుకు మీరు శాయశక్తులా సహకరించారు. ఆచార్య కోదండరాంతో మాట్లాడి.. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి నేను సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఎల్బీ స్టేడియంలోనే పదోన్నతులు పొందిన మీతో సమావేశం ఏర్పాటు చేశాం. ఈ క్షణంలో తెలంగాణ భవిష్యత్తు ఎక్కడుందని ఎవరైనా అడిగితే.. ఎల్బీ స్టేడియంలో మీ రూపంలో ఉందని చెబుతాను. తెలంగాణ సాధనలో ఉపాధ్యాయులది క్రియాశీల పాత్ర. రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది పేద పిల్లల భవిష్యత్తును తల్లిదండ్రులు మీ చేతుల్లో పెట్టారు. అందుకే తెలంగాణ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని చెబుతున్నా. రాష్ట్రంలో 10 వేల ప్రైవేటు బడుల్లో 33 లక్షల మంది పిల్లలు చదువుకుంటున్నారు.. 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 26 లక్షల మందే ఉన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈసారి ఇంకా 2 లక్షల మంది తగ్గారు. మిమ్మల్ని ఒకటే అడుగుతున్నా.. ప్రైవేటులో పనిచేసే టీచర్లు మీకంటే ఎక్కువ చదువుకున్నారా? అక్కడ ఇంటర్ పాసైన వారు.. డిగ్రీ తప్పినవారు ఉన్నారు. అయినా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు తగ్గుతున్నారంటే ఎక్కడో లోపం ఉంది. అందుకు కేవలం ఉపాధ్యాయులను నిందించాలనుకోవడం లేదు. మా(పాలకుల) వైపు కూడా లోపం ఉండొచ్చు. మౌలిక వసతులు కల్పించకపోవడం, అమ్మాయిలకు మూత్రశాలలు ఏర్పాటు చేయలేకపోవడం లాంటి పలు కారణాలు ఉండొచ్చు. దీనిపై మనం ఆలోచన చేయాలి.

**10 శాతం నిధులు ఇద్దామనుకున్నాం...**

రాష్ట్రంలో విద్యావ్యవస్థ బాగుపడాలని భావించా. అందుకే బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలనుకున్నాం. ఇతర హామీలను నెరవేర్చాలని చివరకు 7.3 శాతం.. అంటే రూ.21 వేల కోట్లకుపైగా నిధులు ఇచ్చాం. వేల మంది పదవీ విరమణకు ముందు ఒక్క పదోన్నతైనా పొందుతామా? అని ఎదురుచూశారు. భాషా పండితులైతే 20 ఏళ్లుగా పదోన్నతుల కోసం చేయని ప్రయత్నం లేదు. వాటన్నిటికి పరిష్కారం చూపాం. దాదాపు 30 వేల మందికి పదోన్నతులు దక్కాయి. మరో 30 వేల మందిని బదిలీ చేశాం. అందుకే మీ ముందుకు ధైర్యంగా వచ్చా. ఇంకా చిన్న చిన్న సమస్యలు ఉంటే పరిష్కరిస్తాం. నిన్న ఒకాయన గుంటూరు, అమెరికాలో పెద్ద చదువులు చదివానని చెప్పారు. ఆయనకు ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం లేదేమో. నేను మాత్రం సర్కారు బడుల్లోనే చదువుకున్నా. మీరు చెప్పిన పాఠాలతోనే సీఎంను అయ్యా. ఆత్మవిశ్వాసంతో నిటారుగా నిలబడ్డాను. ఊళ్లో బడికి పంపిస్తే ఏమైనా అనుకుంటారేమోనని కొందరు భావిస్తుంటారు. అది మారాలి. ప్రభుత్వ బడిలో పిల్లల్ని చదివించడం ఆత్మగౌరవంగా భావించేలా చూడాలి. అందుకే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తున్నాం. మీతో చర్చించడానికి మాకు ఇబ్బందులు, భేషజాలు లేవు. బడుల్లో పారిశుద్ధ్యం బాధ్యత అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా సహాయ సంఘాలకు అప్పగిస్తున్నాం. అందుకు రూ.79 కోట్లు ఇస్తున్నాం. ఇళ్లకు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇస్తున్నప్పుడు విద్యతోనే తెలంగాణ భవిష్యత్తు ముడిపడి ఉన్నప్పుడు బడులకు ఉచిత విద్యుత్తు వద్దా? అని ఆలోచించాం. అందుకే 30 వేల ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సరఫరా చేయాలని విద్యుత్తు శాఖకు ఆదేశాలిచ్చాను.

**మన విద్యావేత్తల్ని అవమానించారు**

తెలంగాణ వస్తే విద్యా విధానం మెరుగవుతుందని అనుకున్నాం. చుక్కా రామయ్య, కోదండరాం, హరగోపాల్ లాంటి వారికి గౌరవం దక్కుతుందని భావించాం. అవమానించే విధంగా.. అనుమానించే విధంగా చూశారు. ఒకప్పుడు మోహన్‌రెడ్డి లాంటి ఉపాధ్యాయ సంఘ నేతలు వస్తే చంద్రబాబు, వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి లాంటి వారు కూడా ఎదురొచ్చి సమస్యలు విని పరిష్కరించేవారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఏమైందో మీకు తెలియంది కాదు. ఎల్బీస్టేడియం నుంచి అందరూ స్ఫూర్తి నింపుకొని వెళ్లాలి. ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్యను పెంచుదాం.. బడులను, పిల్లల్ని తీరిదిద్దుతామని ప్రతిజ్ఞ చేద్దాం. మీరు సిద్ధమేనా?" అని సీఎం అన్నారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ త్వరలో 11,062 ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయబోతున్నాని చెప్పారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కూర రఘోత్తంరెడ్డి, నర్సిరెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేణుగోపాల్‌రావు, షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు రామచంద్రునాయక్, లక్ష్మణ్‌కుమార్, ఉపాధ్యాయ సంఘాల నేతలు బీరెల్లి కమలాకర్‌రావు, మారెడ్డి అంజిరెడ్డి, జంగయ్య, పర్వత్‌రెడ్డి, కటకం రమేశ్, సి.జగదీశ్, చెన్నయ్య, కృష్ణుడు, హనుమంతరావు, వీరాచారి, నానావత్ సురేష్, చందూరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొలువుల జాతర

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం రూపొందించింది. భర్తీ చేసే ఉద్యోగాల సంఖ్య, ఇతర వివరాలను ఉద్యోగ ప్రకటన(నోటిఫికేషన్)ల్లో వెల్లడించనుంది. ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్ ప్రధాన పరీక్షల సమయానికి కొత్తగా మరో గ్రూప్-1 ప్రకటన జారీ చేయనుంది. జీవో నం.55లోని 19 ప్రభుత్వ విభాగాలు, తత్సమాన స్థాయి పోస్టులతో పాటు యూపీఎస్సీ తరహాలో అటవీ విభాగంలోని సహాయ కన్జర్వేటర్(ఏసీఎఫ్) పోస్టులకు కలిపి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఉంటుందని ఉద్యోగ క్యాలెండర్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. వచ్చే ఏడాది కొత్త గ్రూప్-2, 3 ఉద్యోగ ప్రకటనలు వెలువడనున్నాయి. జీవో 55లో పేర్కొన్న ప్రభుత్వ విభాగాలతో పాటు ఇతర విభాగాల్లోని తత్సమాన స్థాయి పోస్టులను వీటిలో చేర్చనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. అయితే గ్రూప్-4 ఉద్యోగాలను గ్రూప్-3తో కలిపి నిర్వహిస్తామని తెలిపింది. గ్రూప్-2 ప్రకటన 2025 మే నెలలో, గ్రూప్-3 నోటిఫికేషన్ జులైలో వెలువడనున్నాయి.

**ఏడాది వ్యవధిలో రెండు టెట్ నోటిఫికేషన్లు**

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కీలకమైన అర్హత పరీక్ష(టెట్)ను రానున్న 12 నెలల వ్యవధిలో రెండుసార్లు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలి టెట్ నోటిఫికేషన్ 2024 నవంబరులో, రెండో నోటిఫికేషన్ 2025 ఏప్రిల్‌లో వెలువడనుంది. తొలి టెట్ 2025 జనవరిలో, రెండో పరీక్ష 2025 జూన్‌లో జరుగుతుంది. టెట్‌కు బీఈడీ, డీఈడీ తత్సమాన అర్హతలు ఉండాలని ప్రభుత్వం తెలిపింది.

**షెడ్యూలు ప్రకారమే గ్రూప్-1 ప్రధాన, గ్రూప్-2, 3**

కొత్త ప్రభుత్వం కొలువుదీరాక ఫిబ్రవరిలో గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ అయింది. ప్రిలిమినరీ పరీక్ష పూర్తయి 1:50 నిష్పత్తిలో ప్రధాన పరీక్షలకు అభ్యర్థుల జాబితా వెలువడింది. మెయిన్స్ పరీక్షలు ఈ ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు జరగనున్నాయని ఉద్యోగ క్యాలెండర్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. 2022లో వెలువడిన గ్రూప్-2 నోటిఫికేషన్ పరీక్షలు డిసెంబరులో నిర్వహించేందుకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తోంది. గ్రూప్-3 ప్రకటనకు సంబంధించిన రాతపరీక్షలు ఈ ఏడాది నవంబరు 17, 18 తేదీల్లో జరుగుతాయని సర్కారు తెలిపింది.

## ఏం చేయాలో ఇప్పుడే చెప్పలేం

రాజధాని అమరావతిలో ఐదేళ్లుగా ఎండకు ఎండి, వానకు తడిసిన నిర్మాణాలు మొత్తం పాడుపడ్డాయి. వీటిని శుక్రవారం పరిశీలించిన హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం అవాక్కయింది. ఎన్జీవో నివాస సముదాయాల్లో ఇనుప చువ్వలు భారీగా తుప్పుపట్టాయి. వీటి విషయంలో ఏం చేయాలన్నది ఇప్పుడే చెప్పలేమని నిపుణులు తెలిపారు. చువ్వలను పూర్తిగా తొలగించిన తర్వాత, లేదా శుభ్రం చేసిన తర్వాతే పనులు ప్రారంభించాల్సి వస్తుందని అభిప్రాయపడ్డారు. పూర్తిస్థాయి పరీక్షలు చేసిన తర్వాతే సామర్థ్యం తేలుతుందని చెప్పారు. ఈ సమస్యను నిశితంగా పరిశీలించిన తర్వాతే ముందుకు సాగాలని, ఇందుకు చాలా సమయం పడుతుందన్నారు. విభాగాధిపతుల బంగ్లాల్లో ఇనుపచువ్వలు తుప్పుపట్టి, స్తంభాలు పలుచోట్ల పగుళ్లు ఏర్పడ్డాయని తెలిపారు. కట్టడాల పటిష్ఠతను అంచనా వేసేందుకు మట్టి పరీక్షలతో పాటు నాన్-డిస్ట్రక్టివ్, కోర్ కటింగ్ పరీక్షలు నిర్వహించాలని సీఆర్డీఏ అధికారులకు నిపుణులు సూచించారు. గత తెదేపా హయాంలో ప్రారంభమై చివరిదశలో ఉన్న నిర్మాణ పనులన్నింటినీ వైకాపా ప్రభుత్వం నిలిపివేసి, వాటిని పాడుబెట్టింది. ఈ కట్టడాల పటిష్ఠతను నిర్ధారించేందుకు ఐఐటీ బృందం రాజధానిలో పర్యటించింది. తొలుత.. ఈ బృందసభ్యులు సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులతో కలసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లలో పలు టవర్లను పరిశీలించారు. అనంతరం మోడల్ ఫ్లాట్‌లో సీఆర్డీఏ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నివాస సముదాయాల నిర్మాణానికి ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు? ఎన్నేళ్ల నుంచి పనులు ఆగిపోయాయి? నిర్మాణాల ప్లాన్, తదితర వివరాలను తెలుసుకున్నారు. అనంతరం అఖిలభారత సర్వీసు అధికారులు, విభాగాధిపతులు, ఎన్జీఓ, గెజిటెడ్, నాలుగో తరగతి ఉద్యోగుల బంగ్లాలు, క్వార్టర్లలో కలియతిరిగుతూ నిర్మాణాలను పరిశీలించారు.

# అది దుశ్శాసన సభ

ప్రజా సమస్యలను అసెంబ్లీలో చర్చించకుండా.. పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని భారాస నేతలు మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ పేరిట ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని.. అది పూర్తిగా ఫేక్ క్యాలెండర్ అని దుయ్యబట్టారు. అది శాసనసభ కానే కాదని, దుశ్శాసన సభ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నోటితో చెప్పలేనివిధంగా దుర్భాషలాడుతూ కాంగ్రెస్ సభ్యులు పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే దానం నాగేందర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని, తక్షణమే యావత్ తెలంగాణ మహిళలకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నేతృత్వంలో శుక్రవారం ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులు అసెంబ్లీ నుంచి గన్‌పార్కు వరకూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బైఠాయించి నినాదాలతో హోరెత్తించారు. వారిని పోలీసులు అదుపులో తీసుకుని వ్యాన్‌లలో ఎక్కిస్తుండగా.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఉద్రిక్తత ఏర్పడింది. ఎట్టకేలకు అందర్నీ పోలీసులు వ్యాన్‌లలో తెలంగాణ భవన్‌కు తరలించారు. అంతకుముందు భారాస నేతలు మీడియాతో మాట్లాడారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని కేటీఆర్ అన్నారు. "దొంగచాటుగా ఏదో రాసుకొని వచ్చి ఇదే జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను మోసం చేశారు. దానిపై చర్చకు అవకాశం ఇవ్వాలని కోరితే శాసనసభాపతి ససేమిరా అన్నారు. గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు పెంచుతామని చెప్పి మోసం చేశారు. ఎక్కడికక్కడ కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. స్వయంగా రాహుల్ గాంధీ అశోక్‌నగర్‌కు వచ్చి.. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో కేసీఆర్ అసలు ఉద్యోగాలే ఇవ్వలేదని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసింది. రేవంత్‌రెడ్డిని కాదు, రాహుల్‌ను అడుగుతున్నా.. మీరు హామీ ఇచ్చిన రెండు లక్షలు ఉద్యోగాలు ఎక్కడున్నాయి? మీ జాబ్ క్యాలెండర్ నిజమైతే.. అందులో రెండు లక్షల ఉద్యోగాలకు సంబంధించిన అంశం ఎందుకు పొందుపర్చలేదు? దమ్ముంటే రాహుల్, రేవంత్‌రెడ్డిలు అశోక్‌నగర్‌కు రావాలి. మేమంతా వస్తాం. మీరు ఒక్క ఉద్యోగం ఇచ్చినట్లు అశోక్‌నగర్‌లో విద్యార్థులు చెబితే.. మేమంతా రాజీనామాలు పెట్టి వెళ్లిపోతాం. మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన 30 వేల ఉద్యోగాలను.. మీరిచ్చినట్లు చెప్పుకోవడం మోసం కాదా? దమ్ముంటే రేవంత్‌రెడ్డి సిటీ సెంట్రల్ లైబ్రరీకి రావాలి! అక్కడికొస్తే విద్యార్థులే తరిమికొడతారు. ఈరోజు శాసనసభకు చీకటి రోజు. అనర్హత వేటు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేకు మైక్ ఇచ్చి శాసనసభను కౌరవసభగా మార్చివేశారు. ఆ సభ్యుడు మహిళా సభ్యులను అసభ్యంగా దూషిస్తోంటే ముఖ్యమంత్రి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ముఖ్యమంత్రిని.. ప్రభుత్వాన్ని తెలంగాణ యువత అభిశంసించాలి. రేవంత్‌రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు.. చీప్ మినిస్టర్!" అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# అక్టోబరు 1 నుంచి నూతన మద్యం విధానం

- మొదటి పేజి తరువాయి

ప్రత్యేక కన్సల్టెన్సీ ద్వారా కూడా అధ్యయనం చేయించనున్నారు. ఆయా నివేదికలు, ప్రతిపాదనలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాక ఈ నెలాఖరులోగా కొత్త మద్యం విధానం సిద్ధం చేయనున్నారు. సెప్టెంబరులో దాని అమలుకు సంబంధించిన ముందస్తు ప్రక్రియ పూర్తి చేసి.. అక్టోబరు ఒకటి నుంచి కొత్త విధానం అమలు ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం ఎక్సైజ్ శాఖపై నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం మాట్లాడుతూ.. ఆదాయం కోణంలో కాకుండా, ఎక్కడా అవకతవకలకు అవకాశం లేని విధంగా నూతన మద్యం విధానం ఉండాలని అధికారులను ఆదేశించారు. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న అత్యుత్తమ ఆచరణలను అధ్యయనం చేయాలన్నారు. 'గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ప్రజల ప్రాణాలు తీసే నాణ్యత లేని మద్యం ఇక రాష్ట్రంలో కనిపించటానికి వీల్లేదు. మద్యం నాణ్యత విషయంలో రాజీపడొద్దు. గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి, పేదలను దోచుకుంది. దీంతో కొనేశక్తి లేక అనేక మంది గంజాయి, కల్తీమద్యం, నాటుసారాకు అలవాటు పడి ఆరోగ్యాల్ని నాశనం చేసుకున్నారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన మద్యం లభించేలా నూతన విధానం ఉండాలి' అని ముఖ్యమంత్రి అన్నారు.

**దర్యాప్తు బాధ్యతలు వారం రోజుల్లో సీఐడీకి**

గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానం ముసుగులో సాగించిన వ్యవస్థీకృత దోపిడీ, కుంభకోణంపై వారం రోజుల్లోగా సీఐడీ దర్యాప్తు ప్రారంభమవుతుందని చంద్రబాబు ప్రకటించారు. గత ఐదేళ్లలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అక్రమాలు, అవినీతి, అవకతవకలు, విధానపరమైన లోపాలు, అడ్డగోలు నిర్ణయాలు, కుంభకోణానికి సంబంధించిన లావాదేవీల దస్త్రాలు తదితరాలన్నీ సమగ్రంగా సిద్ధం చేసి ఈ వారం రోజుల్లోపే సీఐడీకి అప్పగించాలని ఆదేశించారు. దర్యాప్తునకు ఎక్సైజ్ అధికారులు పూర్తిగా సహకరించాలని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

క్రీడల విషయంలో హర్యానా రాష్ట్రం విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ సిరాజ్‌లకు డీఎస్పీ ఉద్యోగాలు ఇచ్చేందుకు ఉద్దేశించిన బిల్లుపై శాసనసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... త్వరలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌ను బ్యాగరికంచెకు షిఫ్ట్ చేయాలని భావిస్తున్నామన్నారు. అక్కడే స్కిల్ యూనివర్సిటీ పక్కన మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం బీసీసీఐతో చర్చించామన్నారు. అంతర్జాతీయస్థాయి క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలని బీసీసీఐని కోరామని, వారు కూడా అందుకు ముందుకు వచ్చారన్నారు. స్పోర్ట్స్ కోసం నిధులతో పాటు ప్రత్యేక కార్యాచరణ ఉంటుందన్నారు.క్రీడాకారులను అన్నివిధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. నిఖత్ జరీన్‌కు ఆర్థిక సాయం చేసినట్లు చెప్పారు. సిరాజ్‌కు విద్యార్హత లేకపోయినప్పటికీ గ్రూప్ 1 ఉద్యోగం ఇస్తున్నట్లు చెప్పారు.రానున్న అసెంబ్లీ సమావేశాలల్లో స్పోర్ట్స్ పాలసీని ప్రవేశ పెడతామన్నారు. స్పోర్ట్స్ స్టేడియంల ఏర్పాటును ప్రోత్సహించే అంశంపై దృష్టి సారించామన్నారు. బీజేపీ సభ్యుడు చెప్పినట్లు మండలానికి ఓ మినీ స్టేడియం నిర్మిస్తే ఉపయోగంగా ఉంటుందన్నారు. కానీ తెలంగాణలో భూముల విలువ బాగా పెరిగి.. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యాయన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేకుండా పోయాయన్నారు. ఏ మండల కేంద్రంలోనైనా ప్రభుత్వ భూమి ఉంటే స్టేడియం నిర్మాణానికి బడ్జెట్ కేటాయించేందుకు తాము సిద్ధమన్నారు. యువతను వ్యసనాల నుంచి బయటకు తీసుకురావడానికి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఈ సభపై ఆ బాధ్యత ఉందన్నారు. సభ్యులు సూచనలు, సలహాలు ఇస్తే క్రీడావిధానానికి పరిశీలిస్తామన్నారు. యూసఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియం సినిమా ఫంక్షన్లకు అంకితమైతే, గచ్చిబౌలిలోని స్టేడియం పెళ్లిళ్లు, పేరంటాలకు, సరూర్ నగర్ స్టేడియం, ఎల్బీనగర్ స్టేడియం రాజకీయ పార్టీల సమావేశాలకు ఉపయోగిస్తున్నారన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే బడ్జెట్‌లో క్రీడల కోసం రూ.321 కోట్లు కేటాయించామన్నారు.

## ఒక్కొక్కరి తోలు తీస్తా..

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. ఈ పరిణామంతో ఆగ్రహానికి లోనైన దానం నాగేందర్.. ఒక్కొక్కరి తోలు తీస్తానంటూ బీఆర్ఎస్ సభ్యులను హెచ్చరించారు. మీ బండారం బయటపెడ్తానంటూ దానం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోసారి ఎమ్మెల్యేగా గెలిచానని ఈ సందర్భంగా దానం నాగేందర్ గుర్తుచేశారు. దానం వ్యాఖ్యలపై దుమారం రేగడంతో ఆయన వివరణ ఇచ్చారు. తాను వాడిన పదాలు వాడుక భాషలోవేనని ఆయన చెప్పుకొచ్చారు. అయితే.. బీఆర్ఎస్ సభ్యులతో పాటు అకర్బుద్దీన్ ఒవైసీ కూడా దానం వాడిన పదజాలంపై అభ్యంతరం తెలిపారు. సభలో అసభ్య పదజాలం తగదని హితవు పలికారు. అసభ్య పదాలను రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ చెప్పారు.

## పెట్టుబడులే లక్ష్యంగా విదేశాలకు సీఎం

- మొదటి పేజి తరువాయి

ఈ నెల 14 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతికుమారి, ఐటీ, పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పరిశ్రమలశాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు వెళ్లనున్నారు. మరోవైపు 4న మంత్రి శ్రీధర్‌బాబు, 5న మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా అమెరికా పర్యటనకు బయలుదేరుతారు. వీరు అక్కడ రేవంత్ బృందంతో కలుస్తారు. 9వ తేదీ వరకు న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అవుతారు. ఈ సందర్భంగా పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశాలున్నాయి. అమెరికాలోని ప్రవాస భారతీయులతోనూ సమావేశమవుతారు. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాలోని సియోల్ నగరానికి చేరుకుంటారు. అక్కడా ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశమవుతారు. 14న రాష్ట్రానికి తిరిగొస్తారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనవరి 15 నుంచి 19 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్నారు. పెట్టుబడుల కోసం విదేశాల్లో పర్యటించడం ఇదే తొలిసారి.

## విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

- మొదటి పేజి తరువాయి

ఆరోపణలకు బలం చేకూరుతోంది. గతంలో జరిగిన ఆయన కుటుంబ సభ్యుల కిడ్నాప్ కేసు పునర్విచారణ జరిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పట్లో పోలీసులు పూర్తి వివరాలు బయట పెట్టకుండా డబ్బు కోసమే కిడ్నాప్ జరిగిందంటూ తేల్చేశారు. ఆ ఘటనపై ఎన్నో అనుమానాలున్నాయని, పునర్విచారణ చేయాలనే డిమాండ్ వచ్చినా పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కేసు మిస్టరీపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. పునర్విచారణకు న్యాయస్థాన అనుమతి కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఓ పోలీసు ఉన్నతాధికారి విశాఖ కేంద్ర కారాగారానికి వెళ్లి.. కిడ్నాప్ కేసులో ప్రధాన నిందితుడైన రౌడీషీటర్ హేమంత్‌తో గంటన్నరకు పైగా మాట్లాడడం చర్చనీయాంశమైంది.

**హేమంత్‌కు గిఫ్ట్‌లు ఎందుకిచ్చారు?**

ఎంవీవీతో పాటు ఆయనకు సన్నిహితుడైన స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ జి.వెంకటేశ్వరరావు (జీవీ)కు రౌడీషీటర్ హేమంత్‌తో ఉన్న సంబంధాలపై పోలీసు ఉన్నతాధికారి జైల్లో ఆరా తీశారు. 'ఎంవీవీ, జీవీ అనేక సెటిల్‌మెంట్లు చేయించారు. అందుకోసం నాకు ఇస్తానన్న డబ్బు ఇవ్వలేదు. పైగా కేసుల్లో ఇరికించి జైలుకు పంపారు. ఆ కోపంతోనే కిడ్నాప్ చేశా' అని హేమంత్ చెప్పినట్లు సమాచారం. అదే నిజమైతే ఎంవీవీ, జీవీలకు ఉచ్చు బిగిసినట్లే. హేమంత్ గ్యాంగ్‌తో సాగించిన భూదందాలు, లావాదేవీలు, ఆర్థిక నేరాలపై కూపీ లాగడమే తరువాయి. కొద్దిరోజుల క్రితం హేమంత్ కోర్టుకు హాజరైన సమయంలో స్నేహితుల ద్వారా సంతకం లేని ఓ లేఖను బయటకు పంపినట్లు సమాచారం. అందులో తనకు అందిన బహుమతుల గురించి వివరిస్తూ 'కొన్ని పంచాయితీలకు సంబంధించి విశాఖ చుట్టుపక్కల 12 చోట్ల విలువైన స్థలాలు, ఐదు విల్లాలు, ఖరీదైన మరో ఐదు కార్లు బహుమానంగా ఇచ్చారు. ఒక రౌడీషీటరుకు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయో విచారిస్తే అసలు విషయాలు బయట పడతాయి' అనేది ఆ లేఖ సారాంశం. ఎంవీవీ బంధువైన బెంగళూరుకు చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి హేమంత్‌కు గిఫ్ట్‌లు ఇవ్వడంపై సమగ్ర విచారణ జరపాలంటూ పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## తెదేపా కార్యాలయంపై దాడి కేసు.. మాజీ ఎమ్మెల్యే వంశీ కోసం గాలింపు

- మొదటి పేజి తరువాయి

అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, తాజాగా శుక్రవారం రమేష్, యూసఫ్ అనే ఇద్దర్ని అరెస్టు చేశారు. రమేష్‌ను కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. యూసఫ్‌ను శనివారం కోర్టులో హాజరుపర్చనున్నారు. మరోపక్క వంశీ సహా, కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న పలువురిని అదుపులోకి తీసుకునేందుకు హైదరాబాద్ వెళ్లిన ప్రత్యేక పోలీసు బృందాలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. కొన్ని రోజులుగా అక్కడే మకాం వేసిన అధికారులు..వంశీ సహా పలువురి కదలికలపై నిఘా ఉంచారు. శుక్రవారం మధ్యాహ్నం వంశీని అరెస్టు చేసినట్లుగా సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం జరిగింది. కానీ అవన్నీ వదంతులేనని పోలీసులు కొట్టిపారేశారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10వ విడతలో 22 మంది బాల కార్మికులకు విముక్తి.

● జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం లో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-%ః% విడుతలో జిల్లా వ్యాప్తంగా 22 మంది బాలలను గుర్తించి వారి తల్లి దండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శు క్రవారం ఈరోజు అని ఉంటదా నువ్వు నేడు ఈరోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 22 మంది బాల కార్మికులను గుర్తించదమైనదని తెలిపారు. ఇందులో 20 మంది మగ పిల్లలు మరియు ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు.వీరిలో 20 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని,ఇద్దరిని బాలుర సంరక్షణా కేంద్రానికి తరలించడమైనదని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 20 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్-%ః% లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## ఐ ఫోకస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సభ పోస్టర్ ఆవిష్కరణ

● ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివలింగం గౌడ్



**సి కే న్యూస్ : ఆగస్టు 2:**ఫరూక్ నగర్ మండల్" ఐ ఫోకస్ " ఫోటో అండ్ వీడియోగ్రఫీ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఫోటోగ్రఫీ ఆత్మీయసభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగ గౌడ్, మరియు షాద్ నగర్ షాద్ నగర్ యూనియన్ ఆధ్వర్యంలో 6 వ తారీకు శంషాబాద్ లో జరగబోయే ఆత్మీయ సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రవితేజ, ప్రధాన కార్యదర్శి ఎంజాల రాజు, కోశాధికారి విజయ్, కుటుంబ భరోసా ఇంచార్జ్ సిరాజుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ గౌడ్, మహేష్, యంజాల శ్రీనివాస్, జహీర్,శివ, వీరేష్, రాజేష్, శ్రీశైలం, అనిల్,వినయ్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి అభినందనలు కృతజ్ఞతలు .తెలుపుతున పదోన్నత పొందిన ఉపాధ్యాయులు



**సి కె న్యూస్ చేగుంట ఆగస్టు 02 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండలం వివిధ గ్రామాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు ఇటీవల పదోన్నతి పొందిన హిందీ తెలుగు పీ.డీ లతో యల్ బి స్టేడియంలో సిఎం రేవంత్ రెడ్డి అభినందన సభ:- జూలై మాసంలో జరిగిన ఉపాద్యాయ పదోన్నతులు ఇచ్చినందుకు కృతజ్ఞతగా ఎల్బీ స్టేడియం లో సీఎం రేవంత్ రెడ్డి ని కలవటానికి బస్సులలో తరలివెళ్లారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ ఈ సమస్య ను కాంగ్రెస్ గవర్నమెంట్లోని సిఎం రేవంత్ రెడ్డి పరిష్కారం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ తరలివెళ్లారు.ఇట్టి కార్యక్రమంలో జగన్ లాల్,సిద్దిరములు,సలీం, కృష్ణమూర్తి, శంకర్,విష్ణు,నందు,ప్రవీణ్, మంజులత,కృష్ణవేణి,మంజుల,లలితపీజిలు గంగరావు,లతంబర్ రావు, తదితరులు తరలి వెళ్ళారు

## ఫోటోగ్రాఫర్ల ఆత్మీయ సభ పోస్టర్ ఆవిష్కరణ





**సి కె న్యూస్ :**షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ మండలం చౌదరి గూడెం మండలంలో ఈరోజు ఆగస్టు 6వ తేదీన శంషాబాద్ లో జరిగే ఫోటోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళన మహాసభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణజరపడం జరిగింది.ఈ కార్యక్రమంలోరంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్,మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, మరియు స్థానిక యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

● పలమనేర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ మమతా రాణి



**పలమనేరు, ఆగస్టు 2, సి కె న్యూస్:** మలేరియా, డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ఈరోజు పలమనేరు ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ మరియు చిన్న పిల్లల డాక్టర్ మమతా రాణి తెలియజేశారు. . వర్షాకాలం దోమల ప్రభావంతో, డెంగ్యూ మలేరియా వస్తుందని, ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్రజలకు అవేర్నెస్ కల్పించారు. జ్వరం వస్తునే.. మంచి పట్టభద్రుడైన డాక్టర్ వద్దకు వెళ్లి చూపించుకోవాలని, అక్కడ, ఇక్కడ చూపించి, తీరా జ్వరం ముదిరిపోయిన తర్వాత వస్తే, కష్టమవుతుందని, డెంగ్యూ ఉన్నట్లయితే, ప్లేట్లెట్స్ మానిటరింగ్ చేసుకుంటూ... చికిత్స అందిస్తామని ఈ సందర్భంగా మమత రాణి తెలియజేశారు. పలమనేర్ ఏరియా హాస్పిటల్ నందు యాంటీ స్నేక్ వినం మెడిసిన్ అందుబాటులో ఉందని, పాము కరిచిన వెంటనే హాస్పిటల్కు తీసుకురావాలని, అలా కాక నాటు వైద్యాలు, చిన్నాచితక డాక్టర్ దగ్గర చూపించడం వల్ల ప్రయోజనం ఉండదని ఈ సందర్భంగా ప్రజలకు అవేర్నెస్ చేశారు.

## ప్రొద్దుటూరు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు మరియు అక్షరాభ్యాసం నిర్వహణ.



● అంగన్వాడీ టీచర్ వి. సునీత సమక్షంలో.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 2.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని. ప్రొద్దుటూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఒకటి నుండి 8వ తేదీ వరకు నిర్వహించేవాడును.

.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో అంగన్వాడి టీచర్ సునీత (హేమ) మాట్లాడుతూ ఈనెల ఒకటో తారీకు నుండి ఎనిమిదో తారీకు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తామని అంగన్వాడి కేంద్రంలో 0నుంచి ఆరు నెలల పిల్లలు .ఏడో నెల నుండి మూడు సంవత్సరాల లోపు .టి హెచ్ ఆర్. పిల్లలు మూడు నుండి ఆరు సంవత్సరాలు.

ప్రీ స్కూల్ పిల్లలు బరువు తీయడం జరుగుతుందని.

ప్రతినెల ఒకటో తేదీ అంగన్వాడి కేంద్రంలో బరువులు తీసి పిల్లల బరువుల గురించి వయసుకు తగ్గ బరువు పిల్లలు ఉండేటట్లుతల్లులకు అవగాహన కల్పించడం జరుగుతుందని.

బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు బిడ్డకు పట్టిస్తే అందులో అనేక కొలెస్ట్రాల్ బలము ఆ పాలల్లో ఉంటుందని ముర్రుపాలు వలన బిడ్డకు అనేక శక్తులు సమకూర్తాయని ఆరోగ్యవంతమైన శక్తి లభిస్తుందని తల్లి నుండి ముందుగా వచ్చే పసుపు. రంగు పాలు .ముదురు రంగు పాలు. బిడ్డకు పట్టించే విధానం గురించి గ్రామంలోని తిరుగుతూ గృహప్రదర్శనాలు బాలింతల ఇంటికి వెళ్లి సవివరంగా వివరించడం ప్రతినెల జరుగుతుందని. అంగన్వాడి టీచర్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు..

ఈ కార్యక్రమంలో ఈరోజు 3౦పిల్లలకు అక్షర అభ్యాసం నిర్వహించడం జరిగిందని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సునీత (హేమ) సెక్టార్ హుస్సేన్ సారు .ఏఎన్ఎం .ఆశ. ఎల్ ఎం హెచ్ పి. లు బాలింతలు తల్లులు మహేశ్వరి నికిత పాల్గొన్నారు.

## ప్రపంచం ఫొటో గ్రఫి డే సందర్భంగా రంగారెడ్డి జిల్లా లో జరిగే ఆత్మీయ సభ పోస్టర్ ఆవిష్కరణ

కేశంపేట్ మండలం లో జిల్లా అధ్యక్షుని చేతుల మీదుగా



**సి కే న్యూస్ :ఆగస్టు 2:**షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట్ మండల కేంద్రంలో ఈ రోజు 6వ తేదీన శంషాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా ఆత్మీయ సభకు పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివలింగం గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శేఖర్ గౌడ్, ఫరూఖ్ నగర్ మండల కోశాధి కారి విజయ్, మరియు ప్రచార కార్యదర్శి శివ కుమార్, గౌరవ అధ్యక్షులు భక్త వత్సల్, మండల అధ్యక్షుడు కాడేమోని బాలు, ప్రచార కార్యదర్శి సూరమోని శివలింగం ముదిరాజ్, కుటుంబ భరోసా ఇంచార్జ్ చిర్ర ప్రభాకర్, రంఘానాయక్,సుధాకర్, గణేష్, మల్లేష్ , పాల్గొనడం జరిగింది.6వ తేదీన జరిగే ఆత్మీయ సభకు ఫోటో %ట% వీడియో గ్రాఫర్ మిత్రులందరు పెద్ద ఎత్తున హాజరు కావాల్సిందిగా వారు కోరడం జరిగింది.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి.

● పి డి ఎస్ యూ గార్ల మండల కార్యదర్శి మహేష్ కుమార్ డిమాండ్




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఆగష్టు 2,** ఇల్లందు నియోజకవర్గం గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి పి డి ఎస్ యు గార్ల మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని కావున తక్షణమే టాయిలెట్స్ ను అలాగే కళాశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు. మరియు విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు సాయి, వాసు, హుస్సేన్, ఉష, శివాని, రక్షిత, సంజన, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి






- మోడల్ స్కూల్లో భోజనం సరిగ్గా లేక టీసీలు విద్యార్థులు తీసుకుంటున్నటువంటి పరిస్థితి
- విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కూడా ఇక్కడ జరుగుతుంది
- మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ అందించాలి
- విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి
- కోడేరు మండల ఎమ్మార్వోకు వినతిపత్రం అందించిన ఎస్ఎఫ్ఐ నాయకులు
- ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్

**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కోడేరు మండల కేంద్రంలోని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ లో సర్వే చేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం భోజనం నాణ్యమైనదిగా పెట్టడం లేదని ఉడకని అన్నం, గుడ్లు, కూరలు వంటి నాసిరకమైన ఉడికి ఉడకనటువంటి భోజనం విద్యార్థులకు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మోడల్ కాలేజ్ హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం ,మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పెట్టడం లేదని, మెనూ ప్రకారం ప్రతిరోజు ఒక్కో రకమైన వెరైటీ పెట్టకుండా పెట్టింది మళ్ళీ పెడుతున్నారని ఆయన తెలిపారు మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ రాత్రివేళ అన్నం నాణ్యత లేని ఆహారం పెడుతున్నారని అది తిని విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం భోజనం హాస్టల్లో మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ రాత్రి భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని లేనిచో రానున్న రోజుల్లో విద్యార్థి ఉద్యమాలు మరింత ఉధృతం అవుతాయని ఆయన హెచ్చరించారు అనంతరం ఆయన కోడేరు మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో కు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, నాయకులు నరసింహ తేజ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడకు ఘన సత్కారం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,**కొత్తగూడెం : సుదీర్ఘకాలం తర్వాత సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'కు వచ్చిన సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పువ్వాడ నాగేశ్వరరావును సిపిఐ, ప్రజా సంఘాల శ్రేణులు శుక్రవారం ఘనస్వతం పలికిన అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సమితి, పలువురు కౌన్సిలర్లు, లాయర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకుడిగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీకి, ప్రజలకు యెనలేని సేవలందించారని కొనియాడారు. పువ్వాడ ఆదర్శనంగా కొత్తగూడెం నియోజకవర్గంలో పార్టీని ముందుకు తీసుకెళతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భాగం మాధవరావు, పోగుల కోటేశ్వర్ రావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల రమేష్, దాసరి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. తదితరులు వున్నారు.

# వర్షం నీటిని ఒడిసి పట్టుట కొరకు ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలి.

**సిమెంటు ఓరలు ప్రత్యేక డిజైన్ తయారీ కొరకు సిమెంట్ ఒరలు పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్:-**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,**ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛతనం పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా మరియు వర్షాలు భారీగా కురుస్తున్నందున రోడ్ల వెంబడి మరియు గ్రామాలలో రోడ్లు వెంబడి నీళ్లు గుంటలు ఏర్పడి నీళ్లు ఎటు వెళ్ళని పరిస్థితిలో వాహనదారులు పాదచారులు ఇబ్బందులు పడకుండా మరియు గ్రామ పంచాయతీలు మునిసిపాలిటీల లో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంట వర్షపు నీటిని ఒడిసిపట్టు ఇంకుడు గుంటల నిర్మాణాల కొరకు సిమెంట్ ఒరలు తయారీ షాపు చుంచుపల్లి మండలంలోని నందాతండా వద్ద ఉన్న షాపున కు జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి ఒక ఒర రేటు ఎంత అని, దానిపై మూత విలువ ఎంత అని మరియు కలెక్టర్ కొన్ని మార్పులు చేర్పులు చెప్పి ఒకటి మోడల్ గా తయారు చేసి ఇవ్వవలసినదిగా కోరడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వీరి వెంట విద్యా చందన డిఆర్డిఓ ఏసిఎల్బి, తాసిల్దార్ చుంచుపల్లి పానెం కృష్ణ, ఎంపీడీవో విడివి అశోక్ కుమార్, ఎం పి ఓ




గుంటి సత్యనారాయణ, ఏపీవో ఈజీఎస్ ఎమ్ రఘుపతి, ఈసీ పిల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు కే సత్యనారాయణ బి భూమిక, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడు డాక్టర్ లు అందుబాటులో ఉండాలి .

డాక్టర్ మట్టా దయానంద్ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**శుక్రవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించి హాస్పిటల్ లో డాక్టర్స్ ను కలుసుకొని ప్రస్తుత ఆరోగ్య రికార్డ్స్ ను తెలుసుకొని హాస్పిటల్ లో రోగులకు ఎల్లప్పుడు డాక్టర్లు అందుబాటులో ఉండాలి అని తెలిపారు.

ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం కోసం వచ్చిన ప్రజలను కలుసుకొని వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ క్రింద 10 లక్షలు వరకు వైద్యం చేయించుకోవచ్చని మట్ట దయానంద్ తెలియజేశారు. ప్రస్తుతం గ్రామాల్లో తీవ్ర జ్వరాలు వున్నాయి అని డాక్టర్స్ ,హాస్పిటల్ సిబ్బంది అందరు అప్రమత్తం గా ఉండి ప్రజలకు వైద్యం అందించి వారి ఆరోగ్య సంరక్షణ బాధ్యత చేపట్టాలి అని తెలియజేసారు.అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించి ఆసుపత్రి ప్రాంతం లో వున్న చెత్త చెదారం ను వెంటనే తీసివేసి పరిశుభ్రం గా ఉంచాలి అని కాంట్రాక్టర్ కు తెలియజేసినరు.

## రైల్వే స్టేషన్ న్యూ పద్మగూడెం లో ఆరోగ్య అవగాహన శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,**శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం – మణుగూరు పరిధిలో గల రైల్వే స్టేషన్ న్యూ పద్మగుడెం గ్రామంలో ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఫీవర్ సర్వే చేస్తూ జ్వర పీడితుల నుండి రక్త నమూనా లను సేకరించారు. గృహ సందర్శన లో ఇంట్లో గల నీటి కంటైనర్లు ను పరిశీలించిన చాలా వరకు లార్వా ను గమనిచుట జరిగింది, ప్రజలకు అవగాహన కల్పిస్తూ,నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. షుగర్, రక్త పోటు పరీక్షలు చేశారు కాచి చల్లార్చిన నీరు తీసుకోవాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని వైద్యులు ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత రావు, హెల్త్ అసిస్టెంట్ – రాంప్రసాద్, శైలజ , ఆశా కార్యా కర్తలు – లిల్లెపుష్ప, రాధ , ఎయిడ్ సంస్థ మండల సోషల్ మొబలైజర్ – నాగేల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన పిల్లలకు తల్లి “మురు పాలు” ఎంతో మేలు





- **తల్లి “మురు పాల” లో వ్యాధి నిరోధక శక్తి**
- **గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తల్లిపాల వారోత్సవము**
- **బాలింతలకు పలు సూచనలు ఇచ్చిన ఏఎన్ఎం జయమ్మ**

**సీకే న్యూస్ ప్రతినిధి, చిన్నంబావి:**చిన్నంబావి మండలం లోని కొప్పు నూరు గ్రామం లో తల్లిపాల వారోత్సవాలను గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించడం జరిగింది బాలింత లను పిలిచి బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వారికి వివరించడం జరిగింది మురు పాల వలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు వివరించి తెలియజేసిన ఏఎన్ఎం జయమ్మ అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలు పుట్టిన అరగంట లోపే పిల్లలకు తల్లిపాలు పట్టించాలని ఆరు నెలలు లేదా రెండు సంవత్సరాల వరకు కంటిన్యూగా తల్లిపాలు పిల్లలకు అవసరమని వారు తెలిపారు పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరు సంవత్సరాలు కచ్చితంగా తల్లిపాలు అందేలా చేసుకోవాలని పలు అంశాలు గర్భిణీలకు బాలింతలకు తెలియజేశారు అదేవిధంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది పాత టైర్లలో తొట్టి లలో నీరు నిల్వ ఉండకుండా చుసుకోవాలని నీరు నిల్వ ఎక్కువ ఉన్నచో దోమలు ఈగల ఎక్కువగా ఉంటాయనీ వీటి వలన టైఫాయిడ్ మలేరియా మరియు ఇతర రోగాలు రావడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా తమ ఇండ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయమ్మ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఖాజ భాను, మణెమ్మ, డి. మణెమ్మ, లక్ష్మి ఆశా వర్కర్లు ఈశ్వరమ్మ,సీత బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

## మొదలైన అంతర్ రాష్ట్ర రాకపోకలు, శాంతించిన గోదావరి.

- **క్లియర్ అయినా టేకులగూడెం రహదారి.**



**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**

భారీ వర్షాలు గోదావరి వరదల కారణంగా గత 20 రోజులుగా రాకపోకలు స్తంభించిపోయిన, ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం వద్ద జాతీయ రహదారి గురువారం నుండి గోదావరి వరద నీరు తగ్గిపోవడంతో, రాకపోకలు కొనసాగుతున్నాయి, సుమారు రెండు వారాలకు పైగా వాగు గుండా గోదావరి వరద నీరు చొచ్చుకు వచ్చి , ఎన్ హెచ్ 163 రహదారిని ముంచేతివేసింది .ఫలితంగా వరంగల్, ఏటునాగారం వాజేడు మీదుగా చత్తీస్ గడ్ , బీజాపూర్, మహారాష్ట్ర తదితర అంతర్రాష్ట్ర రవాణా రోజుల తరబడి నిలిచిపోయింది.వాగు కు ఇరువైపులా కిలోమీటర్ల పొడవున భారీ కంటైనర్లు, లారీలు, ఇతర వాహనాలు స్తంభించిపోయాయి. వాహనాల డ్రైవర్లు రెండు వారాలకు పైగా రహదారి పైనే ఉండి తిండి దొరక్క, వంట సామాగ్రి దొరక్క, నానా కష్టాలు పడ్డారు. అయితే గురువారం ఉదయం రెండు అడుగులు పైగా లోతు ఉన్న రహదారి పైనుండి వాహనాలకు అనుమతించారు. సాయంత్రం వరకు రహదారిపై పూర్తిగా వరదనీరు తొలగిపోవడంతో, అంతర్ రాష్ట్ర రవాణా వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, శుక్రవారం ఉదయం నుండి రాకపోకలు రద్దీగా సాగిస్తున్నాయి. చత్తీస్గఢ్ ఇతర ప్రాంతాల నుండి అత్యవసర సమయాల్లో వైద్యశాలలకు, ఆసుపత్రులకు వెళ్ళు పేషెంట్లు వాహనాల రాకపోకలు వరదల కారణంగా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందు పడ్డారు. అయితే ప్రతి ఏడాది వర్షాకాలం, గోదావరి వరదలు సమయంలో టేకులు గూడెం వద్ద పడవ ను ఏర్పాటు చేయాలని, ఉభయ రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై వాజేడు మండలంలో హర్షం వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్:** ములుగు జిల్లా వాజేడు మండలం ధర్మారం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఒక కీలక మలుపుని దీనికోసం అహర్నిశలు పాటుపడిన మందకృష్ణ మాదిగకు ఎంతో రుణపడి ఉంటామని మాదిగ సామాజిక వర్గం వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పై సుప్రీంకోర్టు సానుకూలంగా ఇటీవల చేసినటువంటి తీర్పు ఎంతో ఆనందాన్నిస్తుందని మాదిగ సామాజిక వర్గంలో ఆర్థిక వ్యత్యాసాలు ఉన్నాయని, మాదిగ జాతి మరియు మాదిగ ఉప కులాలు అభివృద్ధి చెందడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలలో ఏబిసిడి గా వర్గీకరించడం యావత్ మాదిగ జాతి సంతోషిస్తుందని, దీనికోసం పాటుపడిన ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ రుణపడి ఉంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఇంతటి పోరాటాన్ని సాధించిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి అంబేద్కర్



విగ్రహం వద్ద క్షీరాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బలుసు పార్టీ రాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి, ఎం ఎస్ పి అధికార ప్రతినిధి బలుసుపాటి స్వామి, కర్ని ఓంకార్, నేతికన కుల సంఘ అధ్యక్షుడు సల్లూరి సతీష్, గుగ్గిళ్ళ ప్రసాద్ కీసరి రాజు బల్సుపాటి, రామ్మూర్తి, విజయ్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల తనిఖీలు



**సి కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలంలో టేకులగూడెం గ్రామంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. చత్తీస్ఘడ్ సరిహద్దు రాష్ట్రం కావడం మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో టేకులగూడెం గ్రామంలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.

అపరిచిత అనుమానిక వ్యక్తులు ఎవరైనా గ్రామ పరిసరాలలో కనిపిస్తే పోలీసులకి సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు వాహనానికి అన్ని పత్రాలు ఉంచుకోవాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమాన కట్టవలసి ఉంటుందని, మైనర్లకు వాహనాలు తోలడానికి ఇవ్వకూడదని అలా వాహనాలు ఇచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని పేరూరు ఎస్సై తెలిపారు.

ఈ కార్యక్రమంలో పేరూరు ఎస్సై, సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**సి కే న్యూస్ చేగుంట ఆగస్టు 2 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల పట్టణ కేంద్రంలో ఎస్సీ వర్గీకరణపై నిన్న సుప్రీంకోర్టు 7 మంది జడ్జీల కలిసి ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నామనిలి , చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ తరుపున అంబేత్కర్ విగ్రహాన్ని పూల దండ వేశారు . అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని . ఎస్సీ వర్గీకరణతో ఎంతో మందికి విద్య ఉద్యగలో లబ్ధి చేకూరుతుందని అలాగే 2009 నుండి 2014 వరకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ లు ఎన్నోసార్లు పార్లమెంట్లో తెలంగాణ ఎస్సీ వర్గీకరణ కోసం చాలా సార్లు అడగడం కొట్లడం జరిగిందని అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సానుకూలంగా దేశంలోనే తెలంగాణ ఎస్సీ వర్గీకరణ విషయంలో ముందు వరుసలో ఉంచ్చుతమని తెలపడం జరిగింది దని చేగుంట మండల అద్యక్షులు వడ్ల నవీన్ కుమార్ గారు వివరించారు. . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్, %ాజ% సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, సేవాదళ్ నాయకుడు పుర్ర ఆగం గారు దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయి కుమార్ గౌడ్, పిసిసెర్మెన్ అధ్యక్షులు సోమ వెంకట్, సోషల్ మీడియా మోహన్ నాయక్, యువజన అధ్యక్షులు మద్దూరి రాజు, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ గారు, కర్ణంపల్లి శివ, కుమార్, బలరాం తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ మహిళలను మోసం చేసే రాజకీయాలు

- **జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్**



**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 02 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**తెలంగాణ ఆడబిడ్డలను అడ్డం రాజకీయం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అని.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మరియు ఆర్ఎంపి%ఊ% పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పర్,గరిగే నర్సింగరావు అన్నారు.ముఖ్యమంత్రి మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన.కే.టీ.ఆర్...కౌశిక్ రెడ్డి ఇద్దరినీ ఖండిస్తూ.ఈ సందర్భంగా మాట్లాడుతూ.బా.రా.స.నాయకులురాజకీయ ప్రయోజనం తప్ప.తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసిన.రైతు రుణమాఫీ పై.చర్చ జరగకుండా.ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా. చేస్తున్నారని అన్నారు.కౌశిక్ రెడ్డి.శేవా రాజకీయం ద్వారాఎమ్మెల్యేగా గెలిచి. విచ్చలవిడిగా మాట్లాడుతున్నాడని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చి ఎనిమిది మాసాలలోపేఇచ్చినటువంటి హామీలన్నీ అమలు చేస్తుందని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ లేనిపోని ఆరోపణలు చేస్తుందనివారు అని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో. ఉన్నప్పుడు ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదనిగుర్తు చేశారు.ప్రజా సమస్యలపై.అసెంబ్లీలో చర్చ జరగకుండాప్రయత్నం చేస్తున్న.బిఆర్ఎస్ పార్టీ కుట్రనుప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే యువతకి రాజకీయ భవిష్యత్తు..

- యువజన కాంగ్రెస్ ఎన్నికలలో యువత భాగస్వామ్యం కావాలి
- కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్ష అభ్యర్థి ఆకుల వెంకట్...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02, యువతకి రాజకీయ భవిష్యత్తు కల్పించేది ఒక కాంగ్రెస్ పార్టీ అని యువతీ యువకులు మంచి రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి దేశానికి సేవ చేసేందుకు ముందుకు రావాలని కాంగ్రెస్ యువజన విభాగం నాయకుడు ఆకుల వెంకట్ పిలుపునిచ్చారు. ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5 వరకు జరిగే కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికలలో భద్రాచలం మండల అధ్యక్షుడిగా ఆకుల వెంకట పోటీ చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఆయన పాత్రికేయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ యువకుల ను రాజకీయంగా ప్రోత్సహిస్తుందని వెంకట్ స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మకంగా జరగబోయే యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భద్రాచలం మండల అధ్యక్ష స్థానానికి పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీని అభిమానించే యువత ఓటింగ్ లో పాల్గొని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. అనేక సంవత్సరా లుగా అనేక రూపాలలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పై పనిచేసిన అనుభవం ఉందని తనను గెలిపిస్తే భవిష్యత్తులో యువతకి విద్య ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా మంత్రి వర్యులు శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకట్రావు ల ఆశీస్సుల తో భద్రాచలం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజవర్గ యువజన కాంగ్రెస్ అభ్యర్థి గాడి విజయ్ మండల కార్యదర్శి అభ్యర్థి మాచినేని భాను తదితరులు పాల్గొన్నారు

## భారీగా నిషేధిత గంజాయిను పట్టుకున్న పోలీసు అధికారులు.

- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారుగా 62,00,000/- (అరవై రెండు లక్షలు) రూపాయల విలువ గల 247 కేజీల నిషేధిత గంజాయిని వాహన తనిఖీల లో చాకచక్యంగా పట్టుకున్న సీసిఎస్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సైలు ప్రవీణ్, సుమన్ మరియు బూర్గంపాడు ఎస్సై రాజేష్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే 8712682133, 8712682135 నంబర్లకు సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా చేయడంలో జిల్లా ప్రజలు కూడా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గిరిజనులకు అన్యాయం ...

- ఆగస్టు 9న ప్రపంచ గిరిజన దినోత్సవం ప్రభుత్వాలే జరపాలి....
- గిరిజన పోరాటాలను బలపర్చండి ....
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం




ఖమ్మం , సీ కే న్యూస్ :- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో అత్యధికంగా వెనకబడ్డ గిరిజన సంక్షేమం అభివృద్ధి, విద్యా ,వైద్యం ఉపాధి కల్పించాలనే లక్ష్యం ప్రభుత్వాలు కోల్పోయిందని శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సంఘం జిల్లా కార్యాలయంలో భూక్యా కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ను సవరించి గిరిజనులకు అత్యధిక నిధులు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 9 అంతర్జాతీయ గిరిజన దినోత్సవం కార్యక్రమాన్ని ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని ఆయన డిమాండ్ చేశారు, గిరిజన సంఘ నిర్వహించే గిరిజన ఉద్యమాలను ప్రజా ప్రజలందరూ బలపర్చాలని విజ్ఞప్తి చేశారు, ఆగస్టు 9న గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం లో భారీ ప్రదర్శన గిరిజన సాంస్కృతి సంప్రదాయాలతో సభ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు, ఆగస్టు 9న జరుగు గిరిజన దినోత్సవం కార్యక్రమానికి ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు మహిళలు విద్యార్థులు యువకులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, సమావేశంలో జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస నాయక్, భూక్యా కృష్ణ నాయక్, ముడ్ గన్యా నాయక్, బానోత్ బాలాజీ బన్సీలాల్, తజావత్ కృష్ణ కాంత్, హరిచంద్ నాగేశ్వరావు, నందియా, విజయ, రామారావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెంట్లవెల్లి సర్పంచ్, మాజీ సర్పంచ్ ల ముందస్తు హౌస్ అరెస్ట్






- సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన మాజీ సర్పంచులు
- గ్రామ పంచాయితీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:పెంట్లవెల్లి మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మరియు జటప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ
తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు మేరకు మాజీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లుల కొరకు – రాష్ట్ర సచివాలయం ముందు నిరసన దీక్ష చేపట్టాలని సర్పంచుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన నిర్వహించాలన్న సందర్భంగా శుక్రవారం పెంట్లవెల్లి మండల పరిధిలోని మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మరియు జటప్రోలు గ్రామ భారాసా సర్పంచ్ ఎస్కే ఖాజ ను స్థానిక మండల పోలీసులు ముందస్తు మరియు హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది అనంతరం మాజీ సర్పంచ్ ఎస్కే ఖాజ మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని ,రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు పెండింగ్ బిల్లులు రాక ఎంతోమంది సర్పంచులు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు లేనిచో రానున్న సర్పంచ్ ఎన్నికలకు అడ్డ పడతామని ఆయన తెలిపారు ఇట్టి అక్రమ అరెస్టుకు మద్దతుగా గ్రామ భారాస నాయకులు గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్ ,నూర్ పాషా, శాలయ్య పుల్లన్న యాదవ్ , షాబుద్దీన్ శాలయ్య రామస్వామి బాలస్వామి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో గుర్తు తెలియని శవం లభ్యం....



పెబ్బేరు ఆగస్టు02 (సీ కే న్యూస్) పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామ శివారులోని కృష్ణానదిలో శుక్రవారం గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.ఇట్టి విషయమై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా,వనపర్తి ఏరియాస్పత్రి మార్చురీకి శవాన్ని తరలించిన ట్లు తెలిపారు. మృతుడికి దాదాపుగా 50 నుండి 60 సంవత్సరాల వయసు ఉండొచ్చని తెలిపారు.శవాన్ని పోస్టు మార్టం కోసం వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.ఎవరైనా గుర్తుపడితే 8712670624కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు

## రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి.

**రోజుకు 13.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి.**

**రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి**

**ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,దక్షిణ భారత దేశ ఇంధన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు తగినంత బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందని.. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నెలలో రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఏరియా జీఎంలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల్లో 21.65 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాల్సి ఉండగా.. 20.94 మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించామని పేర్కొన్నారు. జులై నెలలో కురిసిన వర్షాల వల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గిందని చెప్పారు. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రతీ రోజూ విలువైనదని.. ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా జరిగేలా చూడాలని కోరారు. అలాగే 13.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించడానికి వీలుగా ఓబీ కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఓబీ లక్ష్యాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలన్నారు. ప్రస్తుతం అడపా దడపా వర్షాల వల్ల ఉత్పత్తికి కొంత ఆటకం అయినప్పటికీ గనుల్లో నిలిచి ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉత్పత్తికి విఘాతం లేకుండా చూడాలన్నారు. ఒక వైపు వర్షాకాలంలో కలిగిన లోటును భర్తీ చేసుకుంటూ ఈ నెలలో ఇచ్చిన లక్ష్యాలను కూడా దాటి ఓవర్ బర్డెన్ తొలగించాలని సూచించారు.ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించొద్దని సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. భూ గర్భ గనుల్లో, అలాగే ఉపరితల గనుల్లోని పని ప్రదేశాల్లో అధికారులు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి సాధించాలని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగులు కూడా రక్షణ సూత్రాలను పాటించాలని, స్వీయ రక్షణను మరవొద్దని, రక్షణ లేని పని ప్రదేశాలను గుర్తిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.
ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి . వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం (సి పి పి) జక్కం రమేశ్, జీఎం(సేఫ్టీ) సుభానీ, జీఎం(ఎంపీ) సుబ్బారావు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు 3 వేలు రూ" అందజేసిన గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు.

- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 02, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని పాత గుండాల గ్రామంలో వరద బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు పంచడం జరిగింది. గుండాల గ్రామంలో 113 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవి మాధవరావు అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ , సచివాలయ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర,అగ్రికల్చరల్ అసిస్టెంట్ లక్ష్మణ్, వెటర్నరీ అసిస్టెంట్ హాలేష్,సచివాలయ పోలీస్ శాంతి,మరియు సచివాలయ సిబ్బంది,స్థానిక లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఫోటోగ్రఫీ డే సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో జరిగే ఆత్మీయ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ

- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ చేతులమీదగా



సి కే న్యూస్ :ఆగస్టు 2: ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఈ రోజు రంగారెడ్డి జిల్లాలోనీ తలకొండపల్లి మండలం,ఆమనగల్లు మండలం, కడ్తాల్ మండలం ,మరియు మాడుగుల మండలలో తొండుపల్లి గ్రామంలోని ఎంఎస్ గార్డెన్ లో జరిగే రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ ఆత్మీయ సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ గౌడ్, తలకొండపల్లి మండలం అధ్యక్షులు నరసింహ, ఆమనగల్ మండల అధ్యక్షులు, సత్యం,కడ్తాల్ మండల అధ్యక్షులు శ్రీశైలం, మాడుగుల అధ్యక్షులు శంకర్ గౌడ్, విజయ్, శివ, ఇబ్రహీం, విజయ్, మరియు వివిధ మండలాల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ లో కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 02 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ ) చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన బెదరమైన సంతోష్ వయసు 28 సంవత్సరాలు తండ్రి కిష్టయ వృత్తి వ్యవసాయం కులం ముదిరాజ్ గురువారం తేదీ 01.08. 2024 నాడు రాత్రి 7:30 సమయంలో తన ఇంట్లో ఉన్న బల్బు ప్లగ్ ను స్విచ్ బోర్డ్ లో పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ ఎడమచేతి చిటికెన వేలుకు తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు అని తల్లి ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ వితరణ.



తల్లాడ ఆగస్టు 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ : తల్లాడ లయన్స్ లో అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటో తారీకు తల్లిపాల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మల్లారం అంగన్వాడి సబ్ సెంటర్ నందు పదిమంది చిన్నపిల్లల తల్లులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేసారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తల్లిపాల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి పండ్లు బ్రెడ్ ఇవ్వడం సంతోషంగా ఉంది అన్నారు. మరియు చిన్నపిల్లలకు తల్లిపాలు ఇవ్వడం మూలంగా పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి వ్యాధులు రాకుండా ఉంటారని తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమానికి హాజరైన తల్లులకు , అంగన్వాడీ టీచర్ లకు మరియు డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు, చిన్నపిల్లలకు శుభాశీస్సులు తెలియజేస్తున్నాను అన్నారు. డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తల్లిపాల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మల్లారం గ్రామంలో మా అధ్యక్షులు సమక్షంలో పదిమంది పిల్లల తల్లులకు పండ్లు బ్రెడ్ అధ్యక్షులు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తల్లులు అందరూ పిల్లలకి డబ్బా పాలు కాకుండా తల్లిపాలే ఇవ్వాలని అవి వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతాయని ఆరోగ్యంగా ఉంటారన్నారు . కావున తల్లులు అందరూ పిల్లలకి తల్లిపాలు ఇవ్వాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ , డాక్టర్ అమృత రాజు , డాక్టర్ రోజా . ఏఎన్ఎంలు ఆయాలు అంగన్వాడీ టీచర్లు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, చాపల నరసింహారావు, చల్లా రామంజయ్య, గ్రామ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు.

# జియో థర్మల్ క్షేత్రంగా మణుగూరు.

- అన్వేషణ, అభివృద్ధి పై కీలక త్రైపాక్షిక ఒప్పందం.
- గోదావరి జియో థర్మల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ఒప్పందంపై సంతకాలు చేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్,
- ఓఎన్జీసీ డైరెక్టర్ సుష్మా రావత్ , తెలంగాణ రెడ్కో జీఎం సత్య వరప్రసాద్.
- దేశంలో అతి పెద్ద జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి క్షేత్రంగా మారనున్న మణుగూరు!
- ఇప్పటికే సింగరేణి 20 కిలోవాట్ పైలట్ ప్రాజెక్టు విజయవంతం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,**మణుగూరు కు సమీపంలోని పగిడేరు వద్ద భూగర్భంలో విస్తారంగా ఉన్న భూతాప (జియో థర్మల్) క్షేత్రం అన్వేషణ, అభివృద్ధిపై సింగరేణి కాలరీస్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్ జీసీ), తెలంగాణ రిన్యూవబుల్ ఎనర్జీ కార్పోరేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (తెలంగాణ రెడ్కో) మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. శుక్రవారం సాయంత్రం సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్, ఓ ఎన్ జీ సీ డైరెక్టర్ (ఎక్స్ ప్లోరేషన్) శ్రీమతి సుష్మా రావత్, తెలంగాణ రెడ్కో జీఎం శ్రీ సత్య వరప్రసాద్లు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. మణుగూరు లో 122 మెగావాట్ల జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు అవకాశం ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించిందన్నారు. సింగరేణి పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం దిశగా ముందుకు వెళ్తోందని తెలిపారు. ఇప్పుడు అన్ని సంస్థలు కూడా వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర సంస్థలతో కలిసి పనిచేస్తూ ముందుకు వెళ్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగానే మణుగూరులో జియో థర్మల్ క్షేత్ర అన్వేషణ లో ఓ ఎన్ జీ సీ, తెలంగాణ రెడ్కోతో కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఓ ఎన్ జీ సీ డైరెక్టర్ శ్రీమతి సుష్మా రావత్ మాట్లాడుతూ.. దేశంలో అతి పెద్ద జియో థర్మల్ క్షేత్రంగా మణుగూరు మారుతుందని పేర్కొన్నారు. ఇక్కడ జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి పూర్తి అనువైన వాతావరణం ఉందని, మరింత అన్వేషణ జరిగితే జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తే కాకుండా హీలియం వెలికితీసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఇప్పటికే సింగరేణి, తెలంగాణ రెడ్కో సహకారంతో క్షేత్ర స్థాయి సర్వేలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రెడ్కో జీఎం సత్య వర ప్రసాద్ మాట్లాడుతూ.. క్లీన్ ఎనర్జీ ప్రోత్సాహం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంస్థలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మణుగూరులో చేపట్టిన ఈ ప్రాజెక్టు విజయవంతం అయితే దేశంలోనే తెలంగాణ కు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం ప్రతిపాదిత గోదావరి జియో థర్మల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లో కేంద్ర ప్రభుత్వ మహా రత్న సంస్థ అయిన ఓ ఎన్ జీ సీ వారు మణుగూరు ప్రాంతంలో జియో థర్మల్ విస్తరించి ఉన్న భూ అంతర్భాగంలో పరిశీలన, అన్వేషణ జరపడంతో పాటు, ఈ ప్రాంతంలో జియో థర్మల్ విద్యుత్తు ఉత్పాదన కేంద్రాల ఏర్పాటుకు గల అవకాశాల పై అధ్యయనం చేసి నివేదికను సమర్పిస్తుంది. ఇప్పటికే రాష్ట్ర అటవీ శాఖ సహకారం కోరుతూ ఒక ఒప్పందం చేసుకున్నారు. అలాగే తెలంగాణ రెడ్కో నోడల్ సంస్థగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు, చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతు లు పొందడానికి సహకారం అందిస్తుంది. సింగరేణి సంస్థ లాజిస్టికల్ సహకారం అందిస్తుంది. ఓ ఎన్ జీ సీ గత కొన్నేళ్లుగా మణుగూరు లో చేస్తున్న అధ్యయనానికి సింగరేణి సహకరిస్తూ వస్తోంది.

మణుగూరు ఏరియాలో ఇప్పటికే భూగర్భం నుండి ఉబికి వచ్చే వేడి నీటి తో విద్యుత్ ఉత్పాదన కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారంతో సింగరేణి సంస్థ ప్రయోగాత్మకంగా 20 కిలోవాట్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో ఈ ప్రాంతంలో జియోథర్మల్ విద్యుత్ ఉత్పదనకు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశంలో జియో థర్మల్ లో మణుగూరు కు అవకాశాలు ఎక్కువ ఈ సందర్భంగా మణుగూరు ప్రాంతంలో ఉన్న జియో థర్మల్ పై అధికారులు వివరిస్తూ దేశంలో ప్రధానంగా 10 భూతాప ప్రాంతాల్లో 381 భూతాప ప్రదేశాలను గుర్తించగా వీటిలో మణుగూరు భూతాప క్షేత్రం అత్యంత ఆశాజనకమైన, తగిన భూతాప సామర్థ్యం కలిగిన ప్రాంతంగా ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు.. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ భూమి లోపల భూతాప కేంద్ర విస్తరణ సహజ సిద్ధంగా ఉందని.. కనుక విద్యుత్తు ఉత్పాదనకు ఎక్కువ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఇతర భూతాప కేంద్రాలకు సరైన రవాణా సౌకర్యం లేదని, అయితే మణుగూరు, పగిడేరు ప్రాంతంలో ఇప్పటికే రవాణా సౌకర్యం అందుబాటులో ఉందని, కనుక ఇక్కడ ఎక్కువ భూతాప కేంద్ర బావులను ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా ఉందని తెలిపారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడ తక్కువ పెట్టుబడితో భూతాప విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సాధ్యమవుతుందని వివరించారు. అంతేకాక ఇక్కడ కి అతి సమీపంలోనే భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ గ్రిడ్ ఉన్నందు వల్ల విద్యుత్ అనుసంధానానికి కూడా ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. కనుక అన్ని విధాల దేశంలోని ఇతర ప్రాంతాల కన్నా మణుగూరు ప్రాంతంలోనే జియో థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు అనేక సానుకూలతలు ఉన్నాయన్నారు. ఇతర పరిశోధనల్లో మణుగూరు ప్రాంతంలో 3500 మెగావాట్ల మేరకు జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉన్నట్లు కూడా నివేదిక లు ఉన్నాయన్నారు. వాస్తవ అవకాశాలను తేల్చేందు కు ఈ అన్వేషణ దోహదపడుతుందన్నారు. 2070 నాటికి సంపూర్ణ కార్బన్ ఉద్గార రహిత విద్యుత్తును ఉత్పత్తి చేయాలని దేశం లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఇలాంటి పర్యావరణహిత విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ఓఎన్జీసీ, సింగరేణి, కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ ఈ కీలక త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చు కున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి . వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం(ఆర్ అండ్ డీ) ఎస్ డి ఎం సుభానీ, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, ఓ ఎన్ జీ సీ తరపున సంస్థ జీజీఎం గోపాల్ జోషి, జీఎం సంజయ్ కుమార్ ముఖర్జీ, చీఫ్ మేనేజర్ రమేశ్ సాట్ల, అనూప్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం అమలు పై సమీక్షా సమావేశం

**తల్లాడ ఆగష్టు 2, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మిట్టకొల చంద్రమౌళి ఆధ్వర్యంలో స్వచ్ఛ ధనం - పచ్చ ధనం కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం ప్రారంభించిందని దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం అయి విజయవంతం చేయాలని కోరారు.ది 05:08:2024 వ తేదీ నుండి 09:08:2024 వ తేదీ వరకు రోజు వారి షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల పంచాయితీ అధికారి, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు




## సచివాలయంలోని. అంగన్వాడి సెంటర్ సందర్శించిన సర్పంచ్ పుణెం సరోజిని



**వి ఆర్ పురం సీకే న్యూస్ ప్రతినిధి** మండలంలోని మండల కేంద్రంలోని రేఖపల్లి పంచాయతీలో గల సచివాలయం పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం సర్పంచ్ పునేం. సరోజిని పరిశీలించారు ,ఆమె మాట్లాడుతూ ముంపుకు గురైన గ్రామాలు పునర్వాస కేంద్రాలు రేఖపల్లి లో కి రావటంతో ఒకపక్క వరదలు మరోపక్క వర్షాలతో రేఖపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని పంచాయతీలోని అంగన్వాడి కేంద్రలలో పిల్లల పోషక ఆహారం ఎలా ఇస్తున్నారని వారికి అన్ని వసతులు కల్పించారా లేదో అని తెలుసుకున్నారు, వరద బాధితులతో పాటుగా పిల్లలు ఉన్నారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పిల్లలను అంగన్వాడి సెంటర్లో ఉంచి కావలసిన పోషక ఆహారం ఇవ్వాలని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా లు అంగన్వాడి టీచర్ అంగన్వాడి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు" పురస్కరించుకొని ఎస్. రాయవరం లో అవగాహన ర్యాలీ.







**ఎస్. రాయవరం, సీకే న్యూస్ ప్రతినిధి:**అనకాపల్లి జిల్లా యస్ రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల అన్ని గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.ఎస్.వి.కె .బాలాజీ ఆదేశాలు మేరకు ప్రపంచ తల్లి పాలు దినోత్సవం ను పురస్కరించుకొని అవగాహన సదస్సులు ,ర్యాలీ లు నిర్వహించామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ ఎస్ వి శక్తి ప్రియ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని ఎందుకనగా తల్లి మొదటగా ప్రసవించిన వెంటనే వచ్చే ముర్రి పాలలో అత్యధిక శాతం పోషక విలువలు ఉంటాయని ,అది బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి వాళ్లు ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేస్తాయని అలాగే ప్రతి తల్లి బిడ్డకు పాలు పట్టించేటప్పుడు పడుకొని ఇవ్వరాదని, కచ్చితంగా బిడ్డ తలక్రింద దిండు పెట్టుకొని పాలు ఇచ్చేటప్పుడు కూర్చొని ఉన్న పొజిషన్ లో ఇవ్వాలని ,పాలు ఇవ్వని తల్లులకు భవిష్యత్తులో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనీ ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ కు హాజరైన బాలింతలకు , గర్భిణీ స్త్రీలకు డాక్టర్ శక్తి ప్రియ అవగాహన కల్పించారు .తదుపరి ఆరోగ్య విస్తరణ అధికారి టి. నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ ఎస్ ఎస్ వి ప్రకాష్, హెల్త్ విజిటర్ వై.సూర్య కుమారి పర్యవేక్షణలో అన్ని గ్రామాల్లో తల్లి పాలు ప్రాముఖ్యత పై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి తల్లి బిడ్డకు పాలు కనీసం ఆరు నెలలు వరకు కచ్చితంగా ఇవ్వాలని తదుపరి మరొక అరు నెలలు తల్లిపాలు తో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని అప్పుడు మాత్రమే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని, డబ్బా పాలు త్రాగించవద్దని తద్వారా న్యూమోనియా బారిన పడి పిల్లలకు ప్రాణాపాయం కల్గవచ్చునని కావున ప్రతి ఒక్కరు తల్లి పాలు మాత్రమే పట్టించాలని ,అలాగే బిడ్డకు పాలు పట్టించిన వెంటనే ఉయ్యాలలో వేయటం వలన, వెల్లకిలా పడుకో బెట్టడం వలన త్రాగిన పాలు శ్వాస నాళం లోకి వెళ్లి ప్రాణ పాయం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కావున ప్రతి ఒక్కరు తల్లిపాలు పట్టించాలని అవగాహన కల్పించారు.తదుపరి 1.తల్లి పాలు ముద్దు...డబ్బా పాలు వద్దు బీ 2.తల్లి పాలు ఇవ్వకుంటే...క్యాన్సర్ వ్యాధి నీ వెంటే అనే నినాదాలు తో అవగాహన ర్యాలీ డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.వీరితో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.అనుష, జి.కొండబాబు, ఎల్.వీణ వాహిని హెల్త్ సెక్రటరీ లు పి.శ్రీరాములు ,పి.నూక రత్నం , కె.విజయ లక్ష్మి, విలేజ్ ఉమెన్ వెల్ఫేర్ సెక్రటరీ ఏ .రూప ,అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, బాలింతలు ,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు




**తల్లాడ ఆగష్టు 2,సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**ఎన్టీఆర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారు .

తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరం ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శైలజ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు పట్టించాలి. బిడ్డకు ఆరు నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని దీనివల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం , ఆశ విజయలక్ష్మ గ్రామంలోని గర్భిణీలు, తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు..



**తల్లాడ ఆగష్టు 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని బాలపేట గ్రామానికి చెందిన కంబాల నాగార్జున, జానకి దంపతుల కుమారుడు మాన్విత్ నాయుడు అన్నప్రాసన్న వేడుక శుక్రవారం అన్నారుగూడెం గ్రామంలోని మహాలక్ష్మమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు( ట్రాక్టర్) హాజరై అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏన్కూర్ కు చెందిన పలువురు వ్యాపారవేత్తలు ఉన్నారు.

## రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 02,**కొత్తగూడెం నియోజకవర్గంలోని నర్సింహసాగర్, రేగళ్లతో పాటు పలు గ్రామాలకు చెందిన రైతులు ఎదుర్కుంటున్న సమస్య లను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి చర్చించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు కలెక్టర్ తో మాట్లాడుతు కొత్తగూడెం నియోజకవర్గ రైతుల సమస్యలను పరిష్కరించి, బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, ఇప్పటికి కొందరికి పాసు పుస్తకాలు రాక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి వారికి పాసు పుస్తకాలు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పథకాలు అందేలా చూడాలని కోరారు. దీనిపై కలెక్టర్ జితీష్ పాటిల్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కారం చూపుతానన్నారు.

## మంథనిలో ఎస్సీ వర్గీకరణ పై సంబరాలు



**సి.కె. న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఆగస్టు 2:**అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో ముందుగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు శుక్రవారం మంథని ప్రధాన చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కి మరియు ఎస్సీ నాయకులు పోరాటం వల్ల విజయం సాధించామని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు అని తెలియజేయడం జరిగింది అనంతరం టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, నాయకులు బూడిద శంకర్, సింగారం కిష్టయ్య, తొకల మల్లేష్, మంథని రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## 70 ఏళ్ల తర్వాత విదేశాలకు మన బ్లాక్ సాల్ట్ రైస్.. అమెరికా, లండన్ లో డిమాండ్ ఎందుకు..?

బ్లాక్ సాల్ట్ రైస్.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉన్న స్పెషల్ రైస్.. జబర్దస్త్ పోషకాలు..టేస్ట్ కు టేస్ట్ ..సువాసన ఉన్న ఈ నల్ల ఉప్పు బియ్యం అమెరికా, లండన్ కు ఎగుమతికి సిద్దంగా ఉన్నాయి. ఇంతకీ ఈ బ్లాక్ సాల్ట్ రైస్ ఉన్న గొప్పతనం ఏంటీ.. ఎందుకు దేశ విదేశాల్లో వాటికి ఇంత ప్రాధాన్యత ఇస్తున్నారు.? ఈ బ్లాక్ సాల్ట్ రైస్ చరిత్ర, ఉత్పత్తి, ఉపయోగాల గురించి ఈ ఆర్టికల్ లో తెలుసుకుందాం..

బ్లాక్ సాల్ట్ రైస్.. యూపీ ప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్..వన్ ప్రొడక్ట్ (%ాణుూా%) గా ప్రకటించిన తర్వాత బ్లాక్ సాల్ట్ రైస్ కు డిమాండ్ పెరిగింది. రుచిలోనూ, వాసనలోనూ సాటిలేనివి. పౌష్టికాహారంలో సాధారణ బియ్యం కంటే చాలా శ్రేష్టమైనవి.. యూపీలో వీటిని కాలనమక అని పిలుస్తారు. యూపీ లోని సిద్ధార్థ నగర్ లో వీటి పుట్టుక, చరిత్ర మొదలైంది. యోగి ప్రభుత్వం ఓడీఓపీ ప్రకటించిన తర్వాత దేశ విదేశాల్లో వీటి క్రేజ్ బాగా పెరిగిపోయింది. బ్లాక్ సాల్ట్ రైస్ సాగు విస్తీర్ణం, దిగుబడి కూడా బాగా పెరిగింది.

**మూడేళ్ళలో ఎగుమతులు మూడురెట్లు పెరిగాయి**

2021తో పోలిస్తే బ్లాక్ సాల్ట్ రైస్ ఉత్పత్తి 2024నాటికి మూడు రెట్లు పెరిగింది. పద్మశ్రీ అవార్డు పొందిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఆర్ సి చౌదరి ఆధ్వర్యంలో పీఆర్డీఎఫ్ (పార్టిసిపేటరీ రూరల్ డెవలప్ మెంట్ ఫౌండేషన్ ), గోరఖ్ పూర్ కలసి ఈ పౌష్టికాహారం అయిన బ్లాక్ సాల్ట్ రైస్ ను ఉత్పత్తి చేస్తునవారు. గత రెండేళ్లలో సింగపూర్ కు 55 టన్నులు, నేపాల్ కు 10 టన్నుల నల్లఉప్పు బియ్యాన్ని ఎగుమతి చేశారు. ఈ డేటా స్వయంగా 17 డిసెంబర్ 2021న రాజ్యసభలో ప్రకటించబడింది.

వీటితోపాటు దుబాయ్, జర్మనీకి కూడా ఎగుమతి చేశారట.. పీఆర్ డీఎఫ్ కాకుండా అనేక సంస్థలు కూడా నల్ల ఉప్పు బియ్యాన్ని ఎగుమతి చేయడానికి సిద్దమయ్యాయి. రానున్న కాలంలో ఈ బియ్యం డిమాండ్ మరింత పెరగనుంది.

**సాగు విస్తీర్ణం కూడా పెరిగింది..**

2023లో బ్లాక్ సాల్ట్ రైస్ సాగు విస్తీర్ణం దాదాపు 80వేల హెక్టార్లకు పెరిగింది. 2024 నాటికి లక్ష హెక్టార్లకు పెరగనుందంటున్నారు. గణాంకాల ప్రకారం.. గడిచిన ఏడేళ్లలో దాదాపు నాలుగు రెట్లకు సాగు పెరిగింది. 2016లో కేవలం 2200 హెక్టార్లు మాత్రమే ఉండగా.. 2022లో 70వేల హెక్టార్లు.. 2023లో 80వేల హెక్టార్లకు చేరింది. ఇప్పుడు యూపీలోనే కాదు మిగతా రాష్ట్రాల్లో కూడా బ్లాక్ సాల్ట్ రైస్ సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారట.

**మిగతా బియ్యం కంటే బ్లాక్ సాల్ట్ రైస్ ఎందుకు మంచివి..**

బ్లాక్ సాల్ట్ రైస్ లో బీటా కెరోటిన్ రూపంలో విటమిన్ ఏ లభిస్తుంది.. ఇలా ఏ విటమిన్ లభించే ఏకైక సహబియ్యం .. నల్ల ఉప్పుబియ్యం. ఇతర బియ్యంతో పోలిస్తే ప్రోటీన్, జింక్ ఎక్కువ మొత్తంలో ఉంటాయి. జింక్ మెదడుకు, ప్రతి వయసులో శరీర అభివృద్ధి తోడ్పడుతుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా((49 నుండి 52%) ఉంది..దీని వల్ల డయాబెటిక్ పేషెంట్లకు ఇతర బియ్యం కంటే చాలా మేలైనవి.

**బ్లాక్ సాల్ట్ రైస్ చరిత్ర**

బ్రిటీష్ పాలన కాలంలో యూపీ ప్రాంతలో ఈ బ్లాక్ సాల్ట్ రైస్ ను ఎక్కువగా పండించేవారట.. బర్డ్ ఘాట్, కాంపియర్ గంజ్, సిద్ధార్థ నగర్ వంటి ప్రాంతాల్లో బ్రిటీష్ వాళ్లకు చెందిన ఫాం హౌజ్ లలో ఈ నల్ల ఉప్పు బియ్యాన్ని సాగు చేసేవారు. నల్ల ఉప్పు రుచి, వాసన గురించి బ్రిటీస్ వారికి బాగా తెలుసు. ఈ లక్ష ణాల కారణంగా నల్ల ఉప్పు బియ్యానికి ఇంగ్లాండ్ లో మంచి ధర పలికేదట. అప్పట్లో ఓడల ద్వారా ఇంగ్లాండ్ కు ఈ బియ్యాన్ని ఎగుమతి చేపేవారు. సుమారు ఏడు దశాబ్దాల తర్వాత అంటే జమీందారీ వ్యవస్థ రద్దు, స్వాతంత్ర్యం అనంతరం ఈ ధోరణి క్రమంగా తగ్గుముఖం పట్టి క్రమంగా ఎగుమతులు ముగిశాయి. అయితే 2024 లో తొలిసారి 5 క్వింటాళ్ల బియ్యాన్ని ఇంగ్లాండ్ , అమెరికాకు ఎగుమతి చేసేందుకు యూపీ సర్కార్ ఏర్పాట్లు చేసింది.

ఎగుమతులు పక్కన పెడితే.. మంచి పోషకాలున్న ఈ బియ్యాన్ని దేశంలోని అన్ని ప్రాంతాల్లో సాగుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తే ఎంతో బాగుంటుందని.. ఈ బ్లాక్ సాల్ట్ రైస్ గురించి విన్నవారంతా కోరుకుంటున్నారు. వారి కోరిక నెరవేరాలని ఆశిద్దాం..

# ఇంట్లో మొక్కలు పెంచితే.. బోలెడన్ని ప్రయోజనాలు

### గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది
### వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల
### ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం
### ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం

కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.

**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి



తగ్గుతుంది.

ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే.. జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

### శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో
### బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి
### ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూాల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.

# అనుపమ నెక్స్ట్ ప్లాన్ మార్చాల్సిందే..!





మలయాళ భామ అనుపమ తెలుగులో ఎంట్రీ ఇచ్చే టైం లో గ్లామర్ షోకి చాలా దూరంగా ఉంటూ వచ్చింది. కానీ కెరీర్ లో ముందుకు వెళ్లాలంటే గ్లామర్ గా కూడా మెప్పించాల్సిందే అని ఫిక్స్ అయిన అమ్మడు ఆశిష్ రెడ్డితో చేసిన రౌడీ బోయ్ తో లిప్ లాక్ తో రెచ్చిపోగా సిద్ధు జొన్నలగడ్డతో చేసిన టిల్లు స్క్వేర్ తో హాలిలిట్ షోతో అదరగొట్టేసింది. టిల్లు స్క్వేర్ హిట్ ఫ్యాక్టర్స్ లో అనుపమ చేసిన స్కిన్ షో కూడా ఒక కారణమని చెప్పొచ్చు. అనుపమ పరమేశ్వరన్ లోని ఈ సెకండ్ వెర్షన్ ఆడియన్స్ కు మాంచి కిక్ ఇస్తుంది. సినిమాలే కాదు ఫోటో షూట్స్ లో కూడా అనుపమ ఏమాత్రం తగ్గట్లేదు. అనుపమలోని ఈ మార్పుని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నా కొందరు అభిమానులు మాత్రం కాస్త ఫీల్ అవుతున్నారు. ఇదిలాఉంటే టిల్లు స్క్వేర్ లో తన గ్లామర్ షోతో కుర్రాళ్లను బుట్టలో వేసుకున్న అనుపమ ఇక మీదట డోస్ మరింత పెంచాలని నిర్ణయించుకుంది.అంతేకాదు కేవలం గ్లామర్ షోనే అన్నట్టు కాకుండా తను ఎంచుకునే పాత్రలకు కూడా మంచి వెయిట్ ఉండేలా అనుకుంటుంది. అనుపమను ఇన్నాళ్లు ఒక టైపు సినిమాల్లోనే చూస్తామని భావించిన ఆడియన్స్ కు తన గ్లామర్ టర్న్ కూడా చూపించి అలరించింది. సో ఇక మీదట అమ్మడు ఎలాంటి పాత్రలకైనా రెడీ అనేస్తుంది. టిల్లు స్క్వేర్ తర్వాత అనుపమకు డిమాండ్ పెరిగిందని తెలుస్తున్నా ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమాలో నటిస్తే మాత్రం అమ్మడు మళ్లీ కెరీర్ రిస్క్ లో పడే ఛాన్స్ ఉంటుంది. మరి అనుపమ నెక్స్ట్ ప్లాన్ ఎలా ఉండబోతుంది. కేవలం గ్లామర్ నే నమ్ముకుంటుందా లేదా తన పత పద్ధతిలో అభినయానికి ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తుందా అన్నది చూడాలి. టిల్లు స్క్వేర్ వల్ల మైలేజ్ పెరిగినా సరే అనుపమ ఇంకా సినిమాలు సైన్ చేసే విషయంలో ఆలోచిస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తనను తాను వెరైటీగా ప్రాజెక్ట్ చేసుకోవాలని భావించి తీసుకున్న ఈ మేకోవర్ ఆమె కెరీర్ కు బాగానే హెల్ప్ అయ్యేలా ఉంది. టిల్లు స్క్వేర్ తో టాలీవుడ్ లో స్పెషల్ డిస్కషన్ గా మారిన అనుపమ ఇక మీదట ఇలాంటి దూకుడే కొనసాగించాలని ఫిక్స్ అయ్యింది.



## చంపు! తమన్నా బ్లాక్ డ్రెస్ షోస్టాపర్



## పిక్ టాక్ : పిచ్చెక్కించే లేడీ విలన్

## నటి అప్స్ ది గ్లామ్ కోటియంట్



ఉత్తరాది బుల్లితెర ప్రేక్షకులకు నాగిని సీరియల్ ద్వారా సుపరిచితురాలు అయిన ముద్దుగుమ్మ మౌనీ రాయ్. సుదీర్ఘ కాలంగా హిందీ ప్రేక్షకులను అలరిస్తున్న మౌనీ రాయ్ ఇటీవల బ్రహ్మాస్త్ర సినిమాలో లేడీ విలన్ గా నటించి సర్ ప్రైజ్ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అలరించింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా ఏళ్లు అవుతున్నా కూడా అందాల ఆరబోత విషయంలో మౌనీ రాయ్ ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈ మధ్య కాలంలో ఈమె సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు కుర్రకారుకు కూడా పిచ్చెక్కించే విధంగా ఉన్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి బ్లాక్ డ్రెస్ లో అందాల నడుము నాభి ని చూపిస్తూ క్లీవేజ్ షో తో పిచ్చెక్కించే విధంగా ఉన్న ఈమె అందంకు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. అసలు ఈమె అందుకు హీరోయిన్ స్థాయి ఆఫర్లు రావాలి అంటూ కొందరు కామెంట్స్ చేస్తే ఈమె అందంను సద్వినియోగం చేసుకోవడంలో మేకర్స్ విఫలం అంటూ మరి కొందరు అంటున్నారు.మొత్తానికి తాజా ఫోటోలు చూసి పిచ్చెక్కి పోతుంది అంటూ కుర్రకారు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న మౌనీ రాయ్ ముందు ముందు మరింతగా వెండి తెర మరియు ఓటీటీ స్క్రీన్ పై రెచ్చి పోవడం ఖాయం అని కూడా టాక్ వినిపిస్తుంది.